క్లుప్తంగా

కంది విత్తనాల పంపిణీ

మధురపూడి: పొలాల్లో గట్లపై వేసేందుకు కంది విత్తనాలను ఉచితంగా అందజేస్తున్నట్టు వ్యవసాయ శాఖ మండల అధికారి ఎ.గౌరీదేవి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మునగాల గ్రామంలో ప్రారంభించామన్నారు. కంది పంటను విస్తృతం చేయాలన్న ఉద్దేశంతో విత్తనాలను అందిస్తున్నామన్నారు. వరి చేలల్లో గట్లపై కంది పంటను పండించడం మేలన్నారు.

విద్యార్థుల విజ్ఞానయాత్ర

రాజానగరం: మారేడుమిల్లిలోని అటవీ ప్రాంతాన్ని ఆదికవి నన్నయ యూనివర్సిటీ జువాలజీ, ఆక్వాకల్చర్ విభాగాల విద్యార్థులు సందర్శించారు. జీవ వైవిధ్యం, అటవీ పరిరక్షణ అంశాలపై తెలుసుకున్నారు. హెచ్ఓడీలు డాక్టర్ పి.విజయనిర్మల, డాక్టర్ కె.రమణేశ్వరి, డాక్టర్ కె.సతీష్‌కుమార్‌ల నేతృత్వంలో విద్యార్థుల విజ్ఞానయాత్ర సాగింది. జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడంలో అడవుల పోషించే పాత్ర గురించి అవగాహన కలిగించారు. అటవీ సిబ్బంది పర్యవేక్షణలో ఈ యాత్ర జరిగింది.

వృద్ధులకు బియ్యం ప్యాకెట్ల వితరణ

రంగంపేట: వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు శిరిగిన వీరన్న ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం అతడి కుటుంబ సభ్యులు వృద్ధులు, వికలాంగులకు బియ్యం ప్యాకెట్లు, గొడుగులు జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు మాట్లాడుతూ కోటపాడు గ్రామాభివృద్ధికి వీరన్న చేసిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గవరసాని లక్ష్మి, మండల పరిషత్ విప్ సుంకర అప్పారావు, బీసీ సెల్ కన్వీనర్ బొట్టు కన్నారావు, గవరసాని రాజు, వెంకటరమణ పాల్గొన్నారు.


పశువులకు టీకాలు

సీతానగరం: వరద ముంపు ప్రాంతమైన ములకల్లంకలో పశువులకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచితంగా గొంతు వాపు నివారణ టీకాలు వేశారు. పశువైద్య శస్త్ర చికిత్సకులు డాక్టర్ కె.భానుతేజ ఆధ్వర్యంలో 384 పశువులకు టీకాలను వేశారు. అనంతరం ఆయన రైతులకు పలు సూచనలు ఇచ్చారు. పారా సిబ్బంది ఆదిలక్ష్మి, మునేంద్ర, ఏహెచ్ఏలు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిని సందర్శించిన పీఆర్‌సీ బృందం

అనపర్తి: అనపర్తి ఏరియా ఆసుపత్రిని ఢిల్లీ నుంచి వచ్చిన జాతీయ ఆరోగ్య మిషన్ జనాభా పరిశోధన మానిటరింగ్ అధికారులు (పీఆర్‌సీ) బృందం సభ్యులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు డాక్టర్ రాజేష్ నాయర్, డాక్టర్ మాథ్యూ, జిల్లా ఏరియా ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ ఎన్.సనత్‌కుమారిలు ఆసుపత్రిలో ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించి వివిధ రిజిస్టర్లను తనిఖీ చేశారు. అదేవిధంగా ల్యాబ్, ఫార్మసీ, ఆపరేషన్ థియేటర్ ఓపీ, ఐపీ వార్డులను తనిఖీ చేసిన బృందం సభ్యులు ఆసుపత్రిలో చేపట్టాల్సిన పారిశుధ్య పనులపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామగుర్రెడ్డి, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బోధనా సవాళ్లపై పుస్తకావిష్కరణ



వర్చువల్ బోధనా సవాళ్లు అనే అంశంతో తయారు చేసిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ పద్మరాజు

రాజానగరం: ఆదివాసీ ప్రాంతాల్లో వర్చువల్ బోధనా సవాళ్లు అనే అంశంతో తయారు చేసిన పుస్తకాన్ని ఆదికవి నన్నయ యూనివర్సిటీ వీసీ ఆచార్య కె.పద్మరాజు శనివారం ఆవిష్కరించారు. ఇదే అంశంపై యూనివర్సిటీలో నిర్వహించిన అంతర్జాతీయ ఆన్‌లైన్ సదస్సులో వచ్చిన పరిశోధన పత్రాలతో ఈ పుస్తకం తయారైంది. 19 దేశాలకు చెందిన సుమారు 900 మంది తమ అనుభవాలను, పరిశోధన పత్రాలను సమర్పించారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

గుర్రపుడెక్క తొలగింపు

పెదపూడి: మండలంలోని పుట్టకొండ పెద్ద కాలువలో జేసీబీ సహాయంతో గుర్రపు డెక్క, చెత్త తొలగింపు ప్రక్రియ పనులు శనివారం జరిగాయి. ఆయా పనుల్ని డ్రెయినేజీ డీఈ రవికిరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రవికిరణ్ మాట్లాడుతూ కరప, కాజులూరు గ్రామాల్లోని పొలాలకు సాగునీరు అందించే పెద్ద కాలువలో గుర్రపు డెక్క, చెత్త తొలగింపు పనులు గత నాలుగు రోజులుగా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పుట్టకొండ సర్పంచ్ వల్లు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

సేవలతో గుర్తింపు

పెదపూడి: విధి నిర్వహణలో నిస్వార్థ సేవలందించే వారికి గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ కేతా తులసి అన్నారు. సంపర జెడ్పీ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళుతున్న ఆరుగురు ఉపాధ్యాయులకు వీడ్కోలు, ట్రిపుల్ ఐటీకి ఎంపికైన ఐదుగురు విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అభినందన, ఏటా ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందానికి సన్మాన సభ శనివారం నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, ఎంఈఓ-1 వెంకటేశ్వరరావు, ఎంఈఓ-2 సీవీవీ సత్యనారాయణ పాల్గొన్నారు.

సుభిక్షంగా సంక్షేమ పాలన

- ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి
- పెడపర్తిలో గడప గడపకూ మన ప్రభుత్వం

అనపర్తి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని పెడపర్తిలో శనివారం ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ పర్యటించిన ఎమ్మెల్యేకు ఆయా ప్రాంతాల ప్రజలు పూల వర్షం కురిపించారు. మహిళలు అడుగడుగునా మంగళ హారతులిస్తూ ఘన స్వాగతం పలికారు. నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ



గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సూర్యనారాయణరెడ్డి

పథకాల వల్ల ఆయా కుటుంబాలకు కలిగిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను పారదర్శకంగా అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రజా సంకల్ప పాదయాత్ర ద్వారా స్వయంగా తెలుసుకున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత వివిధ సంక్షేమ పథకాల అమలు చేసి సంక్షేమ పాలనకు నాంది పలికారని అన్నారు. నవరత్నాల పేరుతో ఇచ్చిన అన్ని హామీలను నాలుగేళ్లలో అమలు చేశారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సత్తి గీతావరలక్ష్మి, సర్పంచ్ నల్లమిల్లి కాంతమ్మ అమ్మిరెడ్డి, ఎంపీటీసీ తమలంపూడి మణి, ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ల కృష్ణారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ పులగం బుల్లిరెడ్డి, ఉపసర్పంచ్ మల్లిడి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయండి

ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు రాజా

రాజానగరం: నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా సూచించారు. రాజమహేంద్రవరంలోని తన కార్యాలయంలో శనివారం ఉదయం నుంచి రాత్రి వరకూ పలు శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. 2019 నుంచి ఇప్పటి వరకూ రాజానగరం, కోరుకొండ, సీతానగరం మండలాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు, వివిధ దశలలో ఉన్న వాటిపై ఈ సమీక్ష జరిగింది. పనులు సకాలంలో పూర్తయితేనే వాటి ప్రయోజనం ప్రజలకు చేకూరుతుందన్నారు. జల్‌జీవన్ మిషన్ పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాల



వివిధ శాఖల అధికారులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

న్నారు. ప్రతి ఇంటికీ కుళాయి నీటిని అందించాలనే లక్ష్యాన్ని సకాలంలో చేరుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాలపై సమీక్షిస్తూ, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఆర్అండ్‌బీ, పంచాయతీ రాజ్ తదితర శాఖలపై కూడా సమీక్షించారు.

సారా బట్టీలపై దాడి

రంగంపేట: సారా బట్టీలపై చేసిన దాడుల్లో ఒకరిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ టి.రామకృష్ణ తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాల ప్రకారం రంగంపేట మండలం ఈలకొలను గ్రామ శివారు జీడి మామిడి తోటల్లో అక్రమంగా సారా తయారు చేస్తున్నట్టు సమాచారం అందడంతో తమ సిబ్బందితో దాడి చేశామన్నారు. దాడుల్లో బట్టీ వద్ద సారా తయారు చేస్తున్నవారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా అంచూరి శ్రీను, కురుకూరి శ్రీను పారిపోగా బత్తిన చిన్న అనే వ్యక్తిని అరెస్టు చేశామన్నారు. దాడిలో 40 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, 300 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేశామన్నారు. అరెస్టు చేసిన బత్తిన చిన్న అనే వ్యక్తిని రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

క్రైస్తవుల ప్రార్థనలు

మధురపూడి: మణిపూర్ రాష్ట్రంలో శాంతి నెలకొనాలని కోరుతూ క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. శనివారం గాడాలలో యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ సమావేశం అధ్యక్షుడు చిర్రా ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. మణిపూర్ మారణకాండలో మరణించిన వారి ఆత్మలకు శాంతి కలగాలని కొద్దిసేపు మౌనం పాటించారు.

జీఈఆర్ సర్వేపై అవగాహన



వలంటీర్లకు జీఈఆర్ సర్వేపై అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ సత్యనారాయణ

బిక్కవోలు: మండలంలోని మండల విద్యా కార్యాలయం వద్ద జీఈఆర్(గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో) సర్వేపై పందలపాకకు చెందిన వలంటీర్లకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సీహెచ్‌వీ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బడిబయట ఉండిపోకుండా పాఠశాలలో చదువుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ విధానం తీసుకొచ్చిందన్నారు. వలంటీర్లు తమ ఫోన్‌లో ఉన్న సీఆర్ యాప్‌లో పరిశీలిస్తే 18 ఏళ్ల విద్యార్థుల వివరాలు గ్రీన్ కలర్ టిక్ మార్కుతో కనిపిస్తాయన్నారు. ఏ విద్యార్థి అయిన బ్లాక్ కలర్ టిక్ మార్కుతో ఉంటే వారు పాఠశాల, కళాశాలలో చేరలేదని అర్థం చేసుకోవాలని చెప్పారు. వారికి అవగాహన కల్పించి చదువుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఎవరిదైనా వయసు తప్పుగా కనిపిస్తుంటే వారికి ఈకేవైసీ అప్‌డేట్ చేయిస్తే సరిపోతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో-2 పూర్ణచంద్రరావు, పందలపాక సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్‌లు పోతుల మణికంఠ రంగారావు, సీహెచ్ రాధ తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలో వ్యక్తి మృతదేహం

సీతానగరం: బొబ్బిల్లంక, జాలిమూడి గ్రామాల మధ్య గోదావరిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకు వచ్చింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు వరదను చూడటానికి స్థానికులు వెళ్లగా ఒడ్డున మృతదేహం ఉంది. దీంతో వీఆర్ఏలకు సమాచారం అందించారు. సీతానగరం ఎస్సై కె.చిరంజీవి అక్కడకు వెళ్లి గోదావరి నుంచి మృతదేహాన్ని బయటకు తీయించారు. దానిని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

అర్హుల ఇంటికే నేరుగా ధ్రువపత్రాలు

రంగంపేట: జగనన్న సురక్ష ద్వారా అర్హుల ఇంటికే నేరుగా ధ్రువపత్రాలు అందుతున్నాయని జెడ్పీటీసీ సభ్యుడు పేపకాయల రాంబాబు అన్నారు. శనివారం మర్రిపూడి, వడిశలేరు గ్రామాల్లో సచివాలయాల వద్ద ఆయా గ్రామాల సర్పంచ్‌లు వేము మాధవి, కొల్లాటి శ్యామలావతిల ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లాటి ఇజ్రాయిల్, జెడ్పీకో-ఆప్షన్ సభ్యుడు లంక చంద్రన్న, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రిమ్మలపూడి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ పోతుల బులివీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

పెదపూడి: మండలంలోని సంపర గ్రామంలో సర్పంచి అద్దంకి మాచరమ్మ అధ్యక్షతన జగనన్న



మాట్లాడుతున్న జెడ్పీటీసీ రాంబాబు

సురక్ష కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామ సభలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు తదితరులు 665 మంది లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పి.విజయభాస్కర్, తహసీల్దార్ టి.సుభాష్, ఉప సర్పంచ్ అద్దంకి సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అరెస్టు

గోకవరం: గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్టు స్థానిక ఎస్సై యువి శివనాగబాబు శనివారం తెలిపారు. గ్రామానికి చెందిన జి.వీరవెంకటరమణ సంత మార్కెట్ సమీపంలో మద్యం విక్రయిస్తుండగా అదుపులోకి తీసుకుని అతని నుంచి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం రాజమహేంద్రవరం తరలించినట్టు తెలిపారు.

ఆరోగ్య కేంద్రాల్లో విజిలెన్స్ తనిఖీలు



రాజానగరం పీహెచ్‌సీలో సిబ్బందిని వివరాలు అడుగుతున్న విజిలెన్స్ అధికారులు

రాజానగరం: ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించేందుకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తనిఖీలు నిర్వహిస్తున్నట్టు రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.కుమార్ తెలిపారు. శనివారం స్థానిక పీహెచ్‌సీని సందర్శించి ఆస్పత్రిలోని వివిధ రికార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మూడు బృందాలుగా ఏర్పడి జిల్లాలోని రాజానగరం, కాకినాడ జిల్లా ఏలేశ్వరం, కోనసీమ జిల్లా ఆలమూరులలో ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశామన్నారు. ఆయా ఆస్పత్రులకు వచ్చిన నిధులు సక్రమంగా వినియోగం అయ్యాయా లేదా అనే విషయాలతో పాటు పరిశీలనలో వచ్చిన అనేక అంశాలతో కూడిన నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. డీఎస్పీ పి.ముత్యాలునాయుడు, ఇన్‌స్పెక్టర్లు సత్యకిశోర్, రమేష్, శ్రీనివాసరెడ్డి, వ్యవసాయాధికారి భార్గవ్ మహేష్, తహసీల్దార్ విజయకుమార్, ఇంజినీర్ సుధీర్, కానిస్టేబుల్స్ లోవకుమార్, ఈశ్వర్, వలీ, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

30న సదస్సు

రాజానగరం: దేశంలో జరుగుతున్న దుష్టపాలన నుంచి రైతులను, కార్మికులను కాపాడాలని ఏపీ రైతు కూలీ సంఘాల సమన్వయ కమిటీ విజ్ఞప్తి చేసింది. దీనిపై ఈ నెల 30న ఉదయం 10 గంటలకు విజయవాడలో కార్మిక, కర్షక రాష్ట్ర స్థాయి సదస్సు జరుగుతుందని రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జె.సత్తిబాబు, పీవీ నాయుడు తెలిపారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

బిక్కవోలు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలను శనివారం అందజేశారు. కొంకుదురు ఉన్నత పాఠశాల సర్పంచ్ సత్తి వీరమణి, ఎంపీటీసీ కొంకుదురు పీవీ, సొసైటీ అధ్యక్షుడు సత్తి నాగిరెడ్డి రాజా తదితరులు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. బిక్కవోలు ఉన్నత పాఠశాల వద్ద ఏఎంసీ మాజీ చైర్మన్ జంగా వీర వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలిచ్చారు. ఊలపల్లిలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోతుల ప్రసాద్‌రెడ్డి విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈఓ సీహెచ్‌వీ సత్యనారాయణ, బిక్కవోలు హెచ్ఎం పీవీ ప్రభాకరరావు, కొంకుదురు ఇన్‌చార్జి హెచ్ఎం కొప్పిశెట్టి కృష్ణసాయి పాల్గొన్నారు.

రంగంపేట: జి.దొంతమూరు గ్రామంలోని రెండు ప్రాథమిక పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వం అందించిన రెండో సెమిస్టర్ పాఠ్య పుస్తకాలను సర్పంచ్ గోలి



కొంకుదురులో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందిస్తున్న నాయకులు

రమణ విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ చెక్కపల్లి నాని, విద్యా కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

సీతానగరం: ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులను అందిపుచ్చుకోవాలని ఎంఈఓ కె.స్వామినాయక్ తెలిపారు. శనివారం సీతానగరం ప్రభుత్వ హైస్కూల్‌లో జగనన్న విద్యా కానుక కార్యక్రమంలో భాగంగా సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఇన్‌చార్జి హెచ్ఎం కన్నూరి సతీష్‌బాబు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంఈఓలు స్వామినాయక్, ముత్యాలు, సర్పంచ్ కోండ్రపు ముత్యాలు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు పెదపాటి డాక్టర్ బాబులు హాజరయ్యారు. అనంతరం 6, 7 తరగతుల విద్యార్థులకు మ్యాథ్స్, సైన్స్, సోషల్ పాఠ్య పుస్తకాలు, 8, 9 తరగతులకు మ్యాథ్స్, సైన్స్ పుస్తకాలను అందించారు.

మధురపూడి: కోరుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రెండో అర్థ సంవత్సరానికి అవసరమైన పుస్తకాలను పంపిణీ చేశారు. వీటిని హెచ్ఎం ఎంఎస్ మణికుమార్ ఆధ్వర్యంలో స్కూల్‌లోని 825 మంది విద్యార్థులకు అందజేశారు.

రాజానగరం: ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు వాసంశెట్టి పెదవెంకన్న, వైఎస్సార్ సీపీ మాజీ కన్వీనర్ మండారపు వీర్రాజు సూచించారు. రాధేయపాలెంలో జగనన్న విద్యా కానుక కిట్లతో పాటు సెమిస్టర్-2 పాఠ్య పుస్తకాలను విద్యార్థులకు శనివారం పంపిణీ చేశారు.